తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ గురువారం 21 - 05 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 3



# ఘనంగా యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కిరణ్ జన్మదిన వేడుకలు

ప్రజావారధి/మోత్కూరు

యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల ఉపాధ్యక్షుడు అవిశెట్టి కిరణ్ జన్మదిన వేడుకలను బుధవారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కిరణ్‌తో కేక్ కట్ చేయించి శాలువ కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, ముశిపట్ల సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి, కౌన్సిలర్ కారుపోతుల వెంకన్నగౌడ్, మార్కెట్ డైరెక్టర్ ఎండి.సమీర్, నాయకులు మెంట నగేష్, నల్ల మధు, మెంట సురేష్, బుశిపాక రమేష్, బుశిపాక రమేష్, నరేష్, శ్రీహరి, ఎండి.షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



# కిశోర్ హయాంలోనే నియోజకవర్గం అభివృద్ధి




ప్రజావారధి/మోత్కూరు

తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హయాంలోనే నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బందెల శ్రీను అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కిశోర్‌పై ప్రత్యేకంగా తయారు చేయించిన మాస్ లీడర్ చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ నిత్యం కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తున్నారని తెలిపారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలిచే నాయకుడని, కిశోర్ తనకు ఎంతో ఇష్టమైన నాయకుడని తెలిపారు.

# చామలను సన్నాసి అనోచ్చా..?

## మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ యాకూబ్ రెడ్డి

- వడ్లు కొనండి అన్న జగదీష్‌రెడ్డిని తిడతారా
- కటింగులు లేకుండా రైతుల వడ్లు కొనాలి

ప్రజావారధి/మోత్కూరు

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటను సకాలంలో కొనడం ప్రభుత్వానికి చేతకావడం లేదని, రైతులను ఇబ్బంది పెట్టకుండా వడ్లు కొనాలని అడిగిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని గుంటనక్క అని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి మాట్లాడటం సరైంది కాదని మోత్కూరు మార్కెట్ మాజీ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వడ్లు కొనడం చేతగాని ఎంపీ చామలను మేం సన్నాసి అనొచ్చా అని ప్రశ్నించారు. రైతుల బాధలు పట్టించుకోకుండా ప్రతిపక్ష నాయకులను తిట్టడం సిగ్గుచేటన్నారు. మాజీ మంత్రి జగదీష్‌రెడ్డిని తక్కువ చేసి మాట్లాడితే బాగుండదని హెచ్చరించారు.



రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పోసి నెల రోజులు దాటుతున్నా కొనడం లేదని, దీంతో రైతులు అష్టకష్టాలు పడుతూ మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నియోజక వర్గంలోని ఏ సెంటర్‌కు వెళ్లి చూసినా రైతులు పడుతున్న గోస తెలుస్తుందన్నారు. గన్నీ సంచులు సకాలంలో ఇవ్వడం లేదని, తూకాలు కావడం లేదని, లారీలు రావడం లేదని, మిల్లర్లు దించుకునే సమయంలో క్వింటాలుకు నాలుగైదు కిలోలు కటింగ్ పెడుతున్నారని, లారీల యజమానులు రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమస్యలన్నింటిపై కనీసం సమీక్షించకుండా రైతుల పక్షాన మాట్లాడిన నాయకులను తిట్టడమేంటని ప్రశ్నించారు. నాయకులపై విమర్శలు మానుకుని ఎలాంటి వసూళ్లు, కటింగులు లేకుండా రైతుల ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com తెలుగు దినపత్రిక



# ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలి

- మోత్కూరులో మెడికల్ షాపుల నిర్వాహకుల నిరసన
- బైక్ ర్యాలీ, షాపుల బంద్

**కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్**




ప్రజావారధి/మోత్కూరు

ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పిలుపుమేరకు బుధవారం మోత్కూరులో మెడికల్ షాపుల నిర్వాహకులు షాపులు బంద్ చేస నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బుక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ క్వాలిఫైడ్ డాక్టర్ల సూచనలు లేకుండా మందులను ఇష్టారాజ్యంగా ఆన్‌లైన్‌లో అమ్ముతున్నారని, సరైన అవగాహన లేకుండా ఆన్‌లైన్‌లో కొంటున్న మెడిసిన్లతో ప్రజలు అనారోగ్యం పాలయ్యే ప్రమాదముందన్నారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలతో గ్రామీణ, పట్టణాల్లో నిర్వహిస్తున్న మెడికల్ షాపులు అమ్మకాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, షాపులు నిర్వహిస్తున్న వారితో పాటు అందులో పనిచేసే వారు ఉపాధి కోల్పోయే ప్రమాదమేర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ రాసిన చీటి లేకుండా మందులు అమ్మవద్దన్న నిబంధనలు ఉన్నప్పుడు ప్రభుత్వాలు ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను ఎలా అనుమతిస్తున్నాయని ప్రశ్నించారు. ఆన్‌లైన్ మందుల అమ్మకాలతో దేశంలో 10 లక్షల మంది మందుల వ్యాపారులు, వాటిపై ఆధారపడి పనిచేస్తున్న సుమారు ఒక కోటి 50 లక్షల మంది ఉపాధి కోల్పోయి నిరుద్యోగులుగా మారే అవకాశముందన్నారు. ప్రభుత్వం వెంటనే ఆన్‌లైన్‌లో మెడిసిన్ అమ్మకాలను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ మోత్కూరు మండల కార్యదర్శి బత్తుల అవిలయ్య, కోశాధికారి ఎం.యాదగిరి, నాయకులు నవీన్ రెడ్డి, వసీం అక్రమ్, బుక్క శ్రీనివాస్, ఎండి.అస్గర్‌అలీ, ఎం.శ్రవణ్‌కుమార్, బి.సాయి, పి.భిక్షపతి, ఎం.చంద్రశేఖర్, పురుగుల రమేష్, పి.స్వామి, బి.వెంకట్, ఆర్.శ్రీనివాస్, బందారపు శేఖర్, నల్ల సందీప్, శ్రీపతి, జనార్దన్, చంద్రమౌళి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.